సాక్షి 24|7
విజయవాడ
మంగళవారం 29-7-2014

# యూరప్‌లో తక్కువ ఖర్చుతో వైద్య విద్య

లబ్బీపేట : యూరప్‌లోని బెలారూస్ విశ్వవిద్యాలయాల్లో తక్కువ ఖర్చుతో వైద్య విద్య పూర్తి చేయవచ్చని బెలారూస్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీ వైస్ డీన్ అలినా బెలియాకోవా తెలిపారు. హోటల్ గేట్‌వేలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. సైన్స్ గ్రూపు చదివి.. స్థానిక వైద్య కళాశాలల్లో సీటు లభించని వారు బెలారూస్ విశ్వవిద్యాలయాల్లో మెడిసిన్ కోర్సు పూర్తి చేయవచ్చని, ఆ తర్వాత మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్క్రీనింగ్‌టెస్ట్ ద్వారా ఇక్కడి కార్పొరేట్, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉద్యోగావకాశాలు పొందవచ్చని చెప్పారు. అక్కడి యూనివర్సిటీల్లో అడ్మిషన్లు ఇచ్చేందుకు మెడికో అబ్రాడ్ సంస్థ ఐఎస్‌వో సర్టిఫికెట్ పొందినట్లు తెలిపారు. బెలారూస్ యూనివర్సిటీల్లో ఉత్తమ బోధన లభిస్తుందని వివరించారు. సమావేశంలో మెడికో అబ్రాడ్ మేనేజింగ్ పార్టనర్ వి.రాజారామ్ పాల్గొన్నారు.